# సెమినారు కథ

## వసుంధర

## మన జాతీయ జంతువు పులి.

### జాతీయ విధానాల్లో మనదేశం కాగితంపులి.

మనకు ఎన్నో విద్యాసంస్థలున్నాయి. వాటి నుంచి బయట పడ్డ వారు రెండురకాలు. ఒకరు నిజంగా చదువుకని విదేశాలకు వెళ్ళి లక్షలార్జిస్తారు. మిగతా వారు చదువుకున్నామని ఉద్యోగాలకైనా ఎగబడతారు. రాజకీయాల్లోనైనా ప్రవేశిస్తారు. ఉద్యోగాలు రానివాళ్లు నిరాశావాదులుగానో, ఉగ్రవాదులుగానో మారి దేశభవిష్యత్తును దిగజార్చుతూంటారు. రాజకీయాల్లో చేరిన వాళ్ళు దేశానికి భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు.

మనకు ప్రణాళికలున్నాయి. అవి నలభైఏళ్ళుగా అమలు జరుగుతున్నాయి. వాటి ప్రకారం అందరూ బాగుపడాలి. కానీ కొందరే బాగుపడ్డారు.

మనది జాతిమత కుల వివక్షత లేని ప్రజాస్వామ్యం. జాతి, మతం, కులంఆధారంగా మన నాయకుల ఎన్నిక జరుగుతోంది.

ఇలా ఎన్నో వున్నాయి చెప్పుకుందుకు.. వీటి గురించి అంతా చెబుతారు. వినివినీ నేను విసిగిపోయాను.

నేనొక రీసెర్చి సైంటిస్టును. దేశానికి పనికొచ్చే పరిశోధనలు చేయమని దేశం నాకుద్యోగాన్నిచ్చింది, సదుపాయాలిచ్చింది. అదంతా కాగితం పులి వ్యవహారమేనని తెలుసుకుందుకు నాకు పాతికేళ్ళు పట్టింది.

ముందు నేను ఆరేళ్ళు కష్టపడి ఓ పెయింట్ తయారు చేశాను. అది చీకట్లో మెరుస్తుంది. ఎండకూ, వానకూ మాయదు, వాడదు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పెయింట్లో పదో వంతు ధరకు వస్తుంది. నా పెయింట్ గురించి పదిమందికీ చెప్పాను. సంస్థ ప్రధానాధికారి పేటెంటు చేయమన్నాడు. చేశాను నుంచి పేటెంటుగా దానికో అయిదువేల రూపాయిల అవార్డిచ్చారు. ఉత్తమ యువ శాస్త్రజ్ఞునిగా నాకు ప్రభుత్వం నుంచి కూడా మరో అయిదువేల రూపాయిల అవార్డు వచ్చింది. ఆఫీస్‌లో ప్రమోషనొచ్చింది. పేటెంటుమాత్రం అమ్ముడు పోలేదు.

అదేమని అడిగితే పరిశ్రమల వారికి ఆసక్తి, నమ్మకం లేదు. అలాంటి పెయింట్ తయారు చేయడానికి వాళ్ళు విదేశీ పేటెంట్లు కొంటున్నారు. స్వదేశీ పేటెంట్లకు ప్రాముఖ్యత నివ్వాలని చట్టముంది. కాగితం పులి.

ఆ తర్వాత నేను మరో అయిదు సంవత్సరాలు కష్టపడి విదేశాల్లో దొరకని వాటిమీద ప్రయోగాలు చేశాను. అవి సత్ఫలితాలనిస్తాయన్న గ్యారంటీ కనబడింది. కానీ సంస్థ ప్రధానాధికారి నన్ను మధ్యలో ఆపాడు. తను చెప్పింది చెయ్యమన్నాడు. క్రమశిక్షణ గల ఉద్యోగిగా నేనాయన మాట విన్నాను. పదేళ్ళకు పైగా అర్థంలేని ప్రయోగాలు చేశాను. ఫలితాలు బాగుండవు మొర్రో అన్నా ఆయన వినడు. ఎందుకంటే మిగతావాళ్లు ఆయన చెప్పినట్టు చేస్తే ఫలితాలూ ఆయన చెప్పినట్టే వస్తున్నాయి. వాళ్ల ప్రాజెక్టు రిపోర్టులతో మొత్తం సైన్సు స్వరూపమే మారిపోతుంది. కానీ అవి కాగితం పులులని నాకేకాదు, చేసిన వారికీ తెలుసు. సంస్థ ప్రధానాధికారికీ తెలుసు.

అయినా ఆయన నా అసమర్థతను తిట్టాడు. అందరూ తను చెప్పిన ప్రకారం సాధిస్తూంటే నేను మాత్రం సాధించలేదన్నాడు. నాకు రావాల్సిన ప్రమోషన్ ఆగిపోయింది.

ఆ తర్వాత ఆయన మారి కొత్తవాడొచ్చాడు. ఈయన సైంటిస్టులందరికీ చెప్పలేనంత స్వతంత్రాన్నిచ్చాడు. నా ప్రాజెక్టును గురించి విని మధ్యలో ఆగిపోయిందని బాధపడ్డాడు. తిరిగి మొదలెట్టమన్నాడు. కానీ ఒక్క షరతు బయటి కంపెనీలో, ప్రభుత్వ సంస్థలో నా ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చెయ్యాలి.

వచ్చిన ఇబ్బంది ఏమిటంటే–సైంటిస్టులు బయటి నుంచి డబ్బు సంపాదిస్తే తప్ప ప్రాజెక్టులకు మోక్షంలేదు. అది ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానం. అందువల్ల సంస్థలు స్వయం పోషకాలవుతాయి. ప్రభుత్వం జీతాలు మాత్రం ఇస్తుంది.

ఇంతకూ సైంటిస్టులు డబ్బు సంపాదించేది ప్రభుత్వ సంస్థల నుంచే! ఎటొచ్చీ అందుకు కంట్రాక్ట్సు కావాలి. పార్టీలు చేయాలి. కొంత అవినీతికీ పాల్పడాలి. ఇవన్నీ చేయగలిగితే నేను సైంటిస్టు నెందుకవుతాను? నా టాలెంటును కాంట్రాక్టులకుపయోగించి పెద్ద వ్యాపారినై కోట్లార్జించేవాణ్ణి. అయినా నా కొలీగ్స్ విజృంభించి డబ్బులు సంపాదిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు వారి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేస్తున్నాయి. ఏరాయైతేనేం పళ్ళూడగొట్టుకునేందుకు? ప్రభుత్వం మా సంస్థకు ప్రాజెక్టుల గురించి డబ్బివ్వడం మానేసింది. కానీ ప్రభుత్వం ఖర్చు తగ్గలేదు. ఇంకా పెరిగిందేమో! కాగితం పులి అంటే ఇంతకు మించి ఏం చెప్పాలి?

ఇలాంటి పరిస్థితుల్లో నా స్నేహితుడు ప్రకాశం న్యూఢిల్లీలో ఓ ప్రభుత్వ సంస్థలో ప్రధానాధికారిగా వున్నట్టు తెలిసింది. అదీ అతడుత్తరం వ్రాస్తేనే! అప్పుడు నేను సిగ్గు విడిచి అతడికి పరిస్థితి తెలియబరుస్తూ ఓఉత్తరం వ్రాశాను. నా ప్రాజెక్టుకు కావాల్సిన డబ్బు లక్షా యాభై వేలు అది చాలా చిన్న మొత్తం మరి!


ప్రకాశం తంతిగా నాకు జవాబిచ్చాడు. నేనడిగింది చాలా చిన్న మొత్తంట. కావాలంటే తను అయిదు లక్షల వరకూ ఇస్తాడట. ప్రాజెక్టుకు మాత్రం కాదు. సెమీనారుకు.

సెమినార్లంటే నాకు చాలా చిరాకు. అవి మనదేశంలో సైంటిస్టులకు తిరునాళ్ళుగా చెప్పబడతాయి. విమానంలో ప్రయాణం, అయిదు చుక్కల హోటళ్ళలో భోజనాలు, అల్లుడి మర్యాదలు, బ్రీఫ్‌కేసులో–సూట్ కేసులో పండుగ బహుమానాలు, చుట్టుపక్కల యాత్రాస్థలాల సందర్శన–వీటి కోసమే సెమినార్లని అనుకునే స్థాయికి సైంటిస్టులందరూ వచ్చేశారు.

సెమినార్లలో సైన్సుకి సంబంధించిన చర్చలూ జరుగుతాయి. అవి పుస్తక రూపంలో వస్తాయి కూడా! కానీ అవీ కాగితం పులులే!

పది పదిహేనేళ్ళ సెమినార్ల అనుభవం తర్వాత నాకు అదంటే విరక్తి మాత్రమే కాదు కసి, ద్వేషం కూడా పుట్టాయి. ఆ విషయం ప్రకాశానికి ఉత్తరం వ్రాశాను కాస్త వివరంగానే!

అప్పుడు ప్రకాశం నాతో టెలిఫోన్లో మాట్లాడాడు. సుమారు నలభై నిమిషాలు. ఆఫీస్ ఫోనే కాబట్టి ఫరవాలేదుట. వాడు నాకు ఫోన్లో చెప్పిన మాటల సారాంశమేమిటంటే...



సెమినారువల్ల ఎన్నో లాభాలున్నాయి. సెమినారు ఖర్చులకు సరైన ఆడిట్ లేదు. డబ్బు బాగా మిగుల్చుకోవచ్చు. అంతగా కావాలనుకుంటే సెమినారుకు అయిదులక్షలు తీసుకుని అకౌంట్లను మసిపూసి మారేడుకాయచేసి అందులో లక్షా యాభై వేలు రీసెర్చి ప్రాజెక్టుకుపయోగించుకోవచ్చు.

ఒక చిన్న తప్పు సదుద్దేశ్యంతో చేసినా అది తప్పే! దురుద్దేశ్యంతో పెద్ద తప్పుకు దిగజారే మనస్తత్వానికది పునాదినిస్తుంది. అందుకే నేను ఏ పనిచేసినా దారితప్ప దల్చుకోలేదు. సెమినార్ విషయం విడిచిపెట్టాను. తన పలుకుబడి చిన్ననాటి స్నేహితుడికుపయోగపడలేదని ప్రకాశం బాధపడ్డాడు.

ఈ కథ నా స్నేహితుడు పాండేకు తెలిసింది. అతడు వెంటనే నా కాంటాక్ట్స్ ఉపయోగించి ప్రకాశం నుంచి సెమి




నార్ డబ్బులు సంపాదించాడు.ఎంతో కాలంగా సెమినార్ చేయాలని అతడి కోరిక. డబ్బు సంపాదించడం కోసం అతడు సెమినార్ ఆర్గనైజింగ్ కమిటీలో నా పేరు కూడా వేశాడు. సబ్జక్టు కూడా నా కిష్టమైనదే ఎన్నుకున్నాడు.

నాకు ఉక్రోషం వచ్చింది. చిరాకు పెరిగింది. కానీ పాండేది నా భాష కాదు. నలుగురూ నడుస్తున్న దారిలో అతడూ నడుస్తున్నాడు తప్ప– నా మనస్తత్వానికి అతడినేమని తప్పు పట్టను?

సెమినారుకు నేను పేపరివ్వనన్నాను. పాండేయే అంతకు పూర్వం మేమిద్దరం కలిసి చేసిన వర్కుకు పేపరుగా రాసి

# ఒక్క పదును కోసం....

చినుకు రాలదు – చేను వానదు
పదును కాదు – పరుగెత్తే కార్తె ఆగదు
ఆకలైనప్పుడు అంగిలి ఎండి పసిది ఏడుస్తుంది
పొదుగు పట్టిపోయాక దూడ అరుస్తుంది
మేను బీటలు వారినా, వాన వంగకపోతే
చేను బెంబేలు పడుతుందా? బెంగ పెట్టుకొంటుంధా?
ఛ!
చేనుకు ఏడవడం తెలీదు – ఓదార్చడం తప్ప;
చేనుకు పిరికితనం తెలీదు – పిడికెడు దానం తప్ప;

విరుటికి విరుదూ యింతే
మృగశిర మృగ్యమైతే,
ఉత్తర ఉత్తదయిపోతే
హస్తచిత్తలు పుస్తెలు తెంచుకొంటే

అమ్మచేను ప్రశ్నించిందా? పలికిందా? పన్నెత్తిందా?
మేడికీ, కాడికీ, నీ వీడకీ
ముందుకు చూదాంలే అంటూ
మౌనంగా భరోసా యిచ్చింది

ఇవాళ ఎక్కడో మేఘం వాలుతోందట!
ఎక్కడో వరదలు పొంగుతున్నాయట!
రైతుల ఆశలు మేఘాలై వలసపోతే
ఇక్కడ చినుకు ఎలా రాలుతుంది?
కానరాని మబ్బుల కోసం కన్నెత్తి చూస్తుంటే

అద్దంకి సీమ రైతుల కళ్ళల్లో
గుళ్ళకమ్మలు సుళ్ళు తిరుగుతున్నాయి!

వానగ్గూడా రెండు ముఖాలుంటాయని,
అది కొండలమీద, బస్తీలగుండెల మీద
మోహరిస్తుంది తప్ప, మట్టిని కనికరించదని
మనకు నేరని విషయంరా – నారాయణా!


ఒరే! నువ్వేందిరా! ఇలా దిగాలు పడతావ్!
నుంచున్న చోటనే నీరైపోతావ్!

మట్టికున్న బుద్ధి మనిషికుండద్దూ!
మట్టి దేవురిస్తుందా? దిగులు పడుతుందా?
దేహీ అని చెయ్ చాచి అడుగుతుందా?
చీకటిని ఆకలిని దిగమింగుతుంది
వేకువనీ వెలుతురునూ వెదుకులాడుతుంది

వానని రమ్మని ఏనాడూ పిలవదు మట్టి
ఆత్మాభిమానం అమ్ముకోదు గుండె తట్టి
వానే – వంగి, వంగి, యింకా వంగి

వింగి వించి వలపు ధారగా వాలి
మట్టిని తాకి, తవిడి, తడిపి, తనిస్తే
మట్టి మహోజ్వలంగా పరిమళిస్తుంది
ఆ పరిమళం కోసమే ఈ ప్రతీక్షణం.

— నాగభైరవ కోటేశ్వరరావు



వా పేరు కూడా పెట్టాడు. వేను ఏ కమిటీలోనూ వుండవన్నాను. పాండే వన్ను కమిటీల్లో వుంచి వా పనులు తనే చేసుకుంటానన్నాడు. చివరకు వేను సెమినార్ నాలుగు రోజులుండవగా రెండు వారాల పాటు సెలవు పెట్టాను. మెడికల్ లీవు! వా మనస్సాక్షిచే వన్ను తప్ప పట్టని విషయాల్లో మెడికల్ లీవు ఒకటి!

అది మూడు రోజుల సెమినార్.

ఆ రోజు రెండవ రోజు...

వా క్వార్టరు పక్కనే తివారీ వుంటున్నాడు. అతడికి సెమినార్లో పేపరుంది. నిన్నట్నించి అతడింటికి రాలేదని తివారీ భార్య సుషమ వా భార్యకు చెప్పకుంది. ఆమె కంగారు పడుతున్న విషయం తివారీకి తెలియబర్చడం కోసం వేను తప్పనిసరిగా సెమినార్ హాలుకు బయల్దేరాను.

సెమినార్‌హాలు అయిదు చుక్కల హోటల్లో వుంది. వేను స్కూటర్ తీయబోతుండగా అలా కార్లో వెడుతూ పాండే కనిపించాడు. అది సెమినార్ కాదు పాండే వన్ను చూసి ఆగాడు. మొహమాటానికి–షెమినారెలా జరుగుతోందని అడిగాను.

డయాస్ అలంకరణ అదిరింది. ఏ ఫంక్షనుకీ రాని మినిస్టరు దీనికొచ్చాడని అంతా ఆనూయపడి చస్తున్నారు. ఇనాగరల్ టీ పేరు చెప్పి ఇచ్చిన ప్యాకెట్లలో మూడు స్వీట్లు పెట్టిన వాణ్ణి వేనొక్కణ్ణే! లంచి–డిన్నరు సూపర్! ఇంతవరకూ అంతా బ్రీఫు కేసులిస్తే వేను సూటుకేసులిచ్చాను. డెలిగేట్ల మొహాలు వెలిగిపోయాయి. నిన్నరాత్రి కల్చరల్ ప్రోగ్రాం కూచిపూడి పెట్టాంకదా– ప్రొఫెషనల్ దొరకలేదని పడ్డ బాధంతా ఎగిరిపోయింది. ఫంక్షన్‌కి వచ్చిన జర్నలిస్టులు కొందరదిరిపోయి ఆ అమ్మాయి ప్రొఫెషనల్ కావడానికింక వ్యవధి ఎంతో పట్టదన్నారు.

పాండే చెప్పకు పోతూంటే ఆపి, తివారీ యింటికి రాలేదుట. వాళ్ళావిడకంగారు పడుతోంది. నీ కేమైనా తెలుసా? అన్నాను.

రాత్రి డ్రింక్సు పార్టీ. ప్రవాహమే అనుకో. భట్ పిచ్చి వాగుడు వాగి రెండు వాంతులు చేసుకున్నాడు. తివారీ.. తివారీ.. ఏమో నాకు గుర్తు లేదు. పార్టీ రాత్రి తెల్లవార్లూ కొనసాగింది కదా. అవుటయిపోయుంటాడు. కంగారేం లేదు. అన్నాడు పాండే.

నీకు కంగారు లేదు కానీ– వాళ్ళావిడకంగారు పడుతోంది. వేను సెమినారు హాలుకు బయల్దేరాను. నువ్వు కాస్త కబురు చెబుతావా?

పాండే తల అడ్డంగా ఊపేసి వేను సెమినారు హాల్లో

అడుగు పెడితే పనులన్నీ ఆగిపోవూ? కావాలంటే నిన్నక్కడ డ్రాప్ చేస్తాను పద! అన్నాడు

నా చేతిలో వెహికలుండడం మంచిది కదా! అన్నాను స్కూటర్‌వదలకుండా

వ్వాట్ యార! కమాన్.ఈ సెమినారునీది. నీకు వెహికిల్స్‌కి లోటా? నీకో బాడ్జి ఇస్తాను. అది పెట్టుకో. సెమినారు హాలు దగ్గర మనకార్లలో ఏది కావాలన్నా వాడుకో. స్వంతానికైనా ఫరవాలేదు.నీకు అడ్డు లేదు అన్నాడు పాండే.

కారెక్కాను. పాండే ఇచ్చిన బాడ్జి పెట్టుకున్నాను. సెమినారు హాలు చేరుకున్నాను. అక్కడ నేనింకా వాకబుచేసేలోగా ఓ ఇద్దరు వలంటీర్లు నా దగ్గరకు వచ్చారు. వాళ్ళను తివారీ గురించి అడగ్గానే నన్ను హాల్లోకి వెళ్ళమన్నారు.

హాలు చాలా పెద్దది. ఒక్కసారి 500 మంది కూర్చుని లెక్చరు వినవచ్చు. అలాంటిది హాల్లో పట్టుమని పదిమంది కూడా వున్నట్టు లేరు. ముందుగా బల్ల-బల్ల వెనుక ముగ్గురున్నారు. ఒకాయన ముఖం ధుమధుమలాడుతోంది. ఆయన పక్కన వున్న ఇద్దరిలో ఒకడు టెక్నికల్ సెషన్ ఛైర్మన్. రెండవ వాడు రాపోర్టియర్.

నేను లోపల అడుగు పెట్టగానే ఛైర్మన్ ఉత్సాహంగా గొంతు సవరించుకుని, అదిగో ఏదో మనిషి వచ్చేశాడు. మీరిక టాక్ మొదలెట్టొచ్చు అన్నాడు.

అప్పుడు టాక్ ఇవ్వడానికాయన లేచాడు.

ఆయన పేరు జాన్సన్. ఒక ఫీల్డులో దారుణమైన ఎక్స్పర్టుట. దేశంలో తనంతటివాడు తనేనని ఆయన నమ్మకం. ఈ సెమినారుకోసం ఎంతో కష్టపడి పేపరు తయారుచేశాడు. ఒక కొత్త పరిశోధన ఫలితాలను డెలిగేట్సుతో పంచుకోవాలని ఆయన మనసు పడుతున్నాడు. ఆయన దేశంలో ఎనిమిది చోట్లా విదేశాల్లో పన్నెండు చోట్లా టాకులిచ్చేట్ట. ఎక్కడా పదిమందికి తక్కువజనం లేరుట. అంతకు తక్కువైతే ఆయనకు ఇన్స్పిరేషనుండదుట. నేను హాల్లో అడుగు పెట్టేసరికి ఆడియన్సు తొమ్మండుగురే వున్నారు. అందుకే ధుమధుమ లాడుతున్నాడాయన.

నాకక్కడతివారీ దొరకలేదు కానీ కూర్చోవడం తప్పనిసరయింది. ఆయన టాకు పదినిమిషాలుండాలి. పావుగంట మాట్లాడేడు.

ఎనీ క్వశ్చన్స్? అన్నాడు ఛైర్మన్

నేను లేచాను. మీకు కేయస్‌మూర్తి తెలుసా? అన్నది నా ప్రశ్న.

జాన్సన్ తల అడ్డంగా ఊపాడు.

ఈ పేపరు ఇది వరకెక్కడైనా ప్రజంట్ చేశారా? అనడిగాను.

ఇదే ఫస్టుటైం! అన్నాడు జాన్సన్.

కానీ కేఎస్‌మూర్తి ఇవే విషయాలు నాలుగేళ్ళ క్రితం ఒక సెమినార్లో ప్రజంట్ చేశాడు అన్నాను.

జాన్సన్ ముఖం ఎర్రబడింది. ఇంపాసిబుల్! అన్నాడు.

నేనాయనకు కేయస్ మూర్తి సెమినారు వివరాలు చెబుతున్నాను.

జాన్సన్ అసహనంగా ఆ ప్రొసీడింగ్సు చూపించండి. అంతవరకూ ఏమీ చెప్పలేను అన్నాడు.

తప్పకుండా! నేను నెక్స్ట్ సెషన్లో మిమ్మల్ని కలుసుకుంటాను అన్నాను.

నా పేపరైపోయింది. నెక్స్ట్ సెషన్లో నేను మీకు దొరక్కపోవచ్చు. రాత్రి డిన్నరు దగ్గర కలుద్దాం అన్నాడు జాన్సన్.

సెమినార్లో ఎవరి పేపర్లయి పోతే వాళ్ళు తుపాకీ దెబ్బకు దొరకరు. లంచి, డిన్నరు. ఈ రెంటి దగ్గరే అంతా ఒక చోట కలిసేది. ఆ విషయం నాకు తెలుసు అందుకని లేచి నిలబడి, 'విత్ ది పర్మిషన్ ఆఫ్ ది చెయిర్' అన్నాను బయటకు పోవడం కోసం.

అప్పుడే నెక్స్ట్ స్పీకర్ని ఛైర్మన్ పిలువగా అటు వెళ్ళాడాయన. ఛైర్మన్ స్పీకర్ వంక చూశాడు. ఆ స్పీకర్‌దీ అలాంటి పేపరేనేమో- నా వంటి వాడు లేకపోవడమే మంచిదనుకున్నట్టున్నాడు. ముఖం ధుమధుమ లాడ్డంలేదు.

నేను బయటకు వచ్చేశాను. అక్కడ ఇద్దరు వలంటీర్లు ముగ్గురు మనుషుల్ని కాళ్ళు పట్టుకుని బ్రతిమలాడుతున్నారు. సెమినారు హాల్లోకి వెళ్ళమని.

ఇది చాలా బాగుంది. ఫలానా థియేటర్ ఎక్కడంటే కబురు చెబుతారేమనుకున్నాం. కారిస్తారనుకున్నాం. సెమినారు హాల్లో నొదుల్తారనుకోలేదు. పేపర్లు విన్నవే అయి పోయాయి, తెలుసా! అంటున్నారు వాళ్ళు ముగ్గురూ.

అప్పుడు వెయిటింగ్ హాల్లో కూర్చున్న నలుగురు పెద్ద మనుషుల వద్దకు వెళ్ళారు వలంటీర్లు. వాళ్ళక్కడెంత సేపుంటారని అడిగి, అరగంటా, అయితే ఇక్కడేం కూర్చుంటారు? లోపల ప్రోగ్రాం జరుగుతోంది. వెడితే మీకూ కాలక్షేపం అన్నారు.

ప్రోగ్రాం అనగానే ఆ పెద్ద మనుషుల ముఖాలు వెలిగాయి. మేము వెళ్ళొచ్చా? అన్నారు వాళ్ళు అమాయకంగా.

నేనక్కణ్ణించి బయటపడ్డాను. తివారీ పేపరునిన్నే అయిపోయింది. అంచేత సెమినారు హాల్లోకి రాడిక! రాత్రి డిన్నరు దాకా అతగాడు దొరకడు.

నేను బయటకురాగానే అంబాసిడర్ కారు డ్రైవరొకడు నా బాడ్జి చూసి సలాం కొట్టాడు. నేను కారెక్కబోతూండగా ఓ వ్యక్తి హడావుడిగా వచ్చి అయ్యా! మీరు సెమినారు మనిషేనా? అనడిగాడు. కాదనబోయి నా పరిస్థితి తెలుసుకుని అవునన్నాను.

అర్జంటుగా మిస్టర్ సేన్‌ని కలవాలి. ఆయన్ను నిన్నటి రోజే కలవాలి. కానీ కుదరలేదు. ఆయన నాకెక్కడ దొరుకుతారు? అన్నాడా వ్యక్తి.

మిస్టర్ సేన్ పేరు విన్నట్టే తోచింది. అవును. జాన్సన్ తర్వాతి స్పీకర్ అతనే!

సెమినార్ హాల్లో వున్నాడని చెప్పాను.

ఆ వ్యక్తి తను సేన్‌ని తీసుకుని వస్తాననీ లిఫ్టుకావాలనీ అడిగేడు. వాళ్ళింటికి తీసుకుని వెడతాట్ట.

## • "కవి - రాజు" •

ఒక పేద కవీశ్వరుడు మహారాజును ఆశ్రయించి, తన దారిద్ర్యాన్ని బాపుకుందామని గంపెడాశతో రాజధానికి చేరాడు. రాజసందర్శనం మాట అటుంచి, కనీసం రాజసభలోకి ప్రవేశించడానికి కూడా ఆయనకు అవకాశం లభించలేదు. వేచి, వేచి వేసారిపోయిన ఆయనకు ఒకనాడు అనుకోకుండా వాహ్యాళికి వెళ్తూ మహారాజు ఎదురుపడినాడు. రాజుగారి అంగరక్షకులు దారి తొలగుమని నెట్టివేస్తుండగానే, ఇంతటి అవకాశం మరిరాదని ఆ మహాకవి అతువుగా తన సుమధుర కంఠంతో ఎలుగెత్తి-

"అర్థందానవ వైరిణా, గిరిజయాప్యర్థం శివస్యాహృతం-
దేవేత్థం జగతీతలే స్మరహరాభావే సమున్మీలతి
గంగ సాగర, మంబరం శశికళా, నాగాధిపాక్ష్మాతలం
సర్వజ్ఞత్వ మధీశ్వరత్వ మగమత్త్వాం. మాంచ భిక్షాటనం"

అన్న శ్లోకాన్ని ఆలపించినాడు. దాని భావమిది:

"ప్రభూ! పరమేశ్వరునిలోని ఒక సగం విష్ణువు, మరొక సగం పార్వతి స్వీకరించేసరికి, మహేశ్వరుడు అగోచరుడైనాడు. ఆయనను ఆశ్రయించి యుండినవన్నీ మరొక ఆధారాన్ని చూసుకోవలసి వచ్చింది. గంగ సముద్రుని, చంద్రుడు గగనాన్నీ, నాగరాజు పాతాళాన్నీ చేరుకొన్నారు. పరమేశ్వరుని సర్వజ్ఞత్వము, అధినాయకత్వమూ ధరణీశ్వరుడవైన నిన్ను చెందినాయి. ఇక మిగిలిపోయిన భిక్షావృత్తి కవీశ్వరుడనైన నన్ను చేరుకొందయ్యా"

ఎంతో చమత్కారంగా తన ఘనతను కీర్తిస్తూ, అందులోనే అతని దీనతను కూడా పరోక్షంగా వివరించిన కవి ప్రతిభకు ముగ్ధుడై మహారాజతనికి జీవితాంతమూ దారిద్ర్య బాధ లేకుండా చేశాడు.

– శ్రీమతి గొల్లాపిన్ని (పాణ్యాం) వసుంధరాదేవి

సరేనన్నాము. అక్కడ సుమారు అయిదు నిమిషాలు ఎగురు చూసేక ఆ వ్యక్తి గాబరాగా వచ్చి పేన్ లెక్చరిప్పుడే అయిందిట. టాయ్ లెట్‌కని వెళ్ళారుట. కానీ ఇప్పుడు టాయ్‌లెట్లో లేరు. హాల్లో లేరు అన్నాడు.

ఇప్పటికిప్పుడు అదృశ్యమయ్యే శక్తి సెమినారుకు వచ్చిన వారిలో వుంటుంది. పేపర్లపోయిందిగా. ఓన్నరు దాకా పేన్ దొరకడు. ఆ విషయమే చెబితే, ఆయనెక్కడ దొరుకుతారో చెప్పండసార్! చాలా అర్జెంట్ పని వుంది అన్నాడా వ్యక్తి దీనంగా.

ఊళ్ళో ఇల్లూ పెళ్ళాం బిడ్డలూ వున్న తివారీ ఓసికికే దిక్కు లేదు. పేన్ గురించి నేనెక్కడ చెప్పగలను?

కార్లో ఆఫీసుకు వెళ్ళాను. లైబ్రరీ చేరుకుని కేఎస్‌మూర్తి సెమినారు పేపరున్న ప్రొసీడింగ్సుకోసం చూశాను. కనబడ లేదు. లైబ్రేరియన్ వద్దకు వెళ్ళాను.

ఆ సెమినార్‌కు మన ఆఫీసునుంచి ముగ్గురు డెలిగేట్లు వెళ్ళారు. ప్రొసీడింగ్స్ కాపీలు వాళ్ళ నుంచి తీసుకోవాలని ఓాలు. మేము కొనలేదు అన్నాడు లైబ్రేరియన్ రికార్డ్సు చూసి.

ఆ సెమినారుకు మొత్తం ముగ్గురం వెళ్ళాం ఒకడు పాండే. అతగాడు నాకిప్పుడు దొరకడు. రెండో వాడు పటేల్. అడిగితే అడక్క, అడక్క సెమినారు ప్రొసీడింగ్స్ అడిగేవా? మా ఆవిడెప్పుడో పాత కాగితాలకో అమ్మేసుంటుంది అన్నాడు.

ఇక నేనే మిగిలాను. ఆ పుస్తకం నా దగ్గరలేదు. ఎవ రికో ఇచ్చాను. చాలా ఏళ్ల క్రితం ఆలోచించగా గుర్తొచ్చింది. బహుశా మూడేళ్ళ క్రితం అది నా దగ్గర సాహూ తీసు కున్నాడు. అతడో సెమినారు చేస్తూ ప్రొసీడింగ్స్‌మోడల్ కావాలని ఈ పుస్తకం తీసుకున్నాడు.

సాహూనడిగాను. అతగాడు తెగ ఆలోచించి ఆలోచించి, అది నా దగ్గర మాత్రం లేదు. ఎక్కడుందో చెప్పలేదు. ఎందు క్కావాలో చెప్పి? అన్నాడు.

జాన్సన్ గురించి చెప్పాను.

సాహూ నవ్వేసి సెమినార్ పేపరు గురించి మరింక హడా వుడి చేస్తున్నావా? కాగితాన్ని నలుపుచేస్తే చాలు. సెమినారు పేపరవుతుంది. నీకు గుర్తువుందో లేదో ఒకసారి గ్రాఫైట్ పొట్లాం కట్టిన కాగితాన్ని పొరపాటున పంపించేస్తే సెమి నార్లో అబ్‌స్ట్రాక్టు యాక్సెప్టయింది. ఆ జాన్సన్ అలాగే ఏదో తంటాలు పడ్డాడు అన్నాడు ఊరుకోమన్నట్టు.

ఊరుకునే వాణ్ణే. కానీ అది ఒరిజినల్ వర్క్ ఫర్ ద ఫస్ట్ టైమినిండియా- అంటూ తెగ హడావుడి చేస్తున్నాడు అన్నాను చిరాగ్గా.

మనదేశంలో సైన్సు కూడా రాజకీయమే! ఏం చేశామని ఎవరూ పట్టించుకోరు. ఏం చేశామని చెబుతున్నామో అదే ముఖ్యం. జాన్సన్ పేపరు కాపీ అని రుజువు చేయడం నీవల్ల కాదు. కావాలంటే నువ్వూ జాన్సన్ పేపరు కాపీ కొట్టి ఇంకో సెమినార్‌కు పంపు. నిన్నూ ఎవరూ పట్టుకోలేరు. అన్నాడు పాపం.

అయినా నేను పట్టు వదలలేదు. కేఎస్ మూర్తి పేపరుకు నేను చాలా ఇంప్రెసయ్యాను. ఆ క్రెడిట్ జాన్సన్ తీసుకో వడం నేను భరించలేను.

సాహుకు నా బాధ అర్థమయినట్టుంది. పోనీ ట్విన్సు దగ్గర ట్రైచేయి అన్నాడు.

ట్విన్సు అంటే నిజంగా కవలలు కారు. ఒకడు చౌలా పంజాబీ ఇంకొకడు నటరాజన్. తమిళం దేశంలో ఎక్కడ సెమినారయినా ఇద్దరూ పేపర్లు పంపుతారు. చాలా పేపర్లో నటరాజన్ పేరుంటుంది. నటరాజన్ పేపర్లో చాలా పేరుం టుంది. వాళ్ళఏడాదికి ముప్పై పేపర్లు తక్కువ కాకుండా ప్రెజంట్ చేస్తూంటారు. గొప్పగొప్ప శాస్త్రజ్ఞులు కూడా ఏడాదికి ఒక్క పేపరు పబ్లిష చేయడం గొప్పగా భావించే రోజుల్లో-వీళ్ళు ముప్పైకి తగ్గకపోవడం విశేషమే గదా!

చౌలా, నటరాజన్‌లలో మరో ప్రత్యేకత వుంది. వాళ్ళు లాబరేటరీకి వెళ్ళి ఒక్క ప్రయోగం కూడా చేయరు. ఆ మధ్య ఒకసారి లాబ్‌లో దొంగతనం జరిగిందని పోలీసులు వచ్చి లాబ్‌లో వేలిముద్రలున్నచోటల్లా ఫోటోలు తీసుకు న్నారు. ఆ సెక్షన్లో అటెండర్లతో సహా కలసి మొత్తం ముప్పై ముగ్గురున్నారు. చౌలా, నటరాజన్‌లవి తప్ప అందరి వేలి ముద్రలూ లాబ్‌లో దొరికాయి. అదీ వారి ఘనత.

వీళ్ళిద్దరూ లైబ్రరీ పుస్తకాలు చదువుతారు. సెమినార్ ప్రొసీడింగ్స్ చూస్తారు. పేపర్లు తయారు చేస్తారు. అంతా వాళ్ళని ట్విన్సు అంటారు.

నేను వాళ్ళ రూంకి వెళ్ళాను. వాళ్ళిద్దరూ చెరో కుర్చీ లోనూ దిగులుగా కనబడ్డారు.

ఏమయింది? అన్నాను.

ఏమవుతుంది. ఒకే ఇంగ్లీషు సినిమా చూసిన హిందీ ప్రొడ్యూసర్లు ఒకరికి తెలియకుండా ఒకరు కాపీ కొడితే రెండూ హిందీ పిక్చర్లుగా వచ్చిన సందర్భాలు కోకొ ల్లలు .కానీ వీళ్ళు రెండుసెమినారు పేపర్లు కాపీ కొట్టి రెండు పేపర్లు తయారుచేశారు. వారంరోజులు శ్రమపడ్డా తీరా చూస్తే రెండూ ఒకటే అయ్యాయి. నేనా పేపర్లు చూసి ఉలిక్కి పడ్డాను. అందులో ఒకటి కేయస్ మూర్తిది. రెండోది పదేళ్ల క్రితం సెమినార్లో ఓ నాయర్ పేపరది. ఆ నాయర్ దాన్నెక్కణ్ణుంచిసంగ్రహించాడో?

నాకు కేయస్‌మూర్తి మీద సింపతీ పోయి జాన్సన్ మీద పుట్టింది. అయినా ట్విన్స్ వంక ఆదోలా చూసి, మీరీ పేపరు పాండే సెమినార్లో ప్రజంట్ చేయాల్సింది. జాన్సన్ నేనయ్యేది? అన్నాను.

లోకల్ సెమినారా? మా ప్రిస్టేజికి భంగం అన్నారు వాళ్ళు స్థానికంగా వుండే పరిచయాలను బట్టి లోకల్ సెమి నార్లో ఎలాంటి పేపరయినా యాక్సెప్టవుతుంది. స్టాండర్డ్ వుండదుట.

కథ ఇంతవరకూ వచ్చేక- నాకు సెమినార్ల మీద మరిం తగా కసి పెరిగిపోయింది. పాండే, తివారీ, జాన్సన్‌ల విషయం తాత్కాలికంగా విడిచిపెట్టి మొత్తం విశేషాన్నంత యథాతథంగా వ్రాసి కామెంట్సు కోసం ప్రకాశానికి పంపాను.

ప్రకాశం మంచి తంతనుగా జవాబొచ్చింది.

డియర్ ఫ్రెండ్! నీ ఆవేదనలో పాయింటుంది. సెమినార్ల గురించి డబ్బు వృథా అవుతున్నదన్నమాట నిజం. సెమినారు ఏ ప్రయోజనాన్నీ సాధించడం లేదన్నదీ నిజం. మనదేశానికి సెమినార్లు సరిపడవు. కాబట్టి నువ్వు సెమినార్లు వాటి తీరుతెన్నులు అనెందుకు మానేయాలి? అన్న అంశంమీద సెమినార్‌కి ఆర్గనైజ్ చేయి. సెమినార్‌కు NOMSE-95 అని పేరు పెట్టు. NOMSE అంటే No More Seminar అన్నమాట. నీకు అయిదు లక్షలేం ఖర్మ- ఇంకా ఎక్కువే గ్రాంటు చేయగ లను. నీ ఆశయ సాధనకు నేనీ విధంగా సాయపడగలిగితే నాకెంతో సంతోషంగా వుంటుంది.

ఉత్తరం ఇంకా చాలా ఉంది. చదవలేదు.

మహాత్ముడి ఆశయ సాధన కోసం నెహ్రూ, నెహ్రూ ఆశయ సాధన కోసం ఇందిర, ఇందిర పొరపాట్లను సరిదిద్దాలన్న ఆశయ సాధనకై జనతా పార్టీ, ఇందిర ఆశయ సాధనకై రాజీవ్‌గాంధీ.

మనదేశం ప్రతి ఒక్కరూ ఇతరుల ఆశయ సాధనల కోసమే తమ తమ జీవితాలను ధారపోస్తున్నారు.

మా తాతగారి ఆశయసాధన నాన్నగారి జీవిత లక్ష్యం. నాన్నగారి ఆశయ సాధన నా జీవితలక్ష్యం.

నా పిల్లలింకా ఎదక్కుండానే నా ఆశయ సాధనల కోసం కృషి చేసే ప్రకాశం నాకు దొరికాడు. ఆ భావోద్వేగంలో ఇంకా ఉత్తరాన్నేమనిచదవగలను? ●

